


## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై దృష్టి సారించాలి



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 31, ప్రభాతవార్త** గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్లో జిల్లా కలెక్టర్ హరినారాయణన్ మెడికల్ అండ్ హెల్త్, మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, ప్రణాళిక శాఖ అధికారులతో సమావేశమై సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా మహిళల ఆరోగ్యం, పిల్లల సంక్షేమం, విద్య, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం సరఫరా, గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో 100శాతం అమలు తదితర అంశాలపై చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా ప్రాధాన్యత ఇండికేటర్స్ లక్ష్య సాధనపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రెండు వారాలకు కొకసారి ఈ అంశాలపై సమీక్షించడం జరుగుచున్నదన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా 10-19 వయస్సు గల పిల్లలకు, 15-49 వయస్సు గల గర్భిణీలకు ప్రతి నెల వైద్య పరీక్షలు నిర్వహించి, రక్తహీనత ఉన్న వారికి ఐరన్ మాత్రలు, అదనపు పౌష్టికాహారం తప్పనిసరి అందేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, అలాగే బరువు తక్కువ, ఎత్తు తక్కువ ఉన్న 5 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి వారికి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందేలా చర్యలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. విద్యాశాఖకి సంబంధించి గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో వంద శాతం సాధించాల్సి ఉంటుందని, ఈ లక్ష్యాల సాధనలో సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యత ఇండికేటర్స్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సంబంధిత డేటాను ఆన్‌లైన్ నమోదుపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేయుడేటాను సచివాలయాల వారీగా రూపొందించాలని, సూచించిన ప్రాధాన్యత ఇండికేటర్స్‌కు సంబంధించి ఆయా శాఖలు చేపడుతున్నఅమలు చేస్తున్న కార్యక్రమాలు సంబంధిత వ్యక్తులకు అందుతున్నదా లేదా అమలు వలన ఆ వ్యక్తులు పరిస్థితి మెరుగుపడినదా లేదా క్షేత్ర స్థాయి పరిశీలించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. వచ్చే వారం నిర్వహించు తదుపరి సమావేశం నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా ప్రాధాన్యత ఇండికేటర్స్ లక్ష్య సాధనకు ఆయా శాఖలు చేపడుతున్న అమలు విధానం, డేటా నమోదుపై పూర్తి స్థాయిలో నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ అదికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ సాంబశివారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచలయ్య, జిల్లా ప్రణాళిక అధికారి సాలేమ్‌రాజు, ఐసీడీఎస్ పీడీ హేమ సుజన, గురుకుల పాఠశాలల డీసీఓ హేమలత, గ్రామ, వార్డు సచివాలయాల కోఆర్డినేటర్ హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర పుటల్లో నిలవనున్న పాదయాత్ర

**నెల్లూరు ఆగస్టు 31, ప్రభాతవార్త-వైద్యం** అడుగడుగునా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, వారిని చైతన్యపరుస్తూ, వారితో మమేకం అవుతూ నేను అండగా ఉంటానని ప్రజలకు భరోసాను కల్పిస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర చరిత్రపుటల్లో నిలిచిపోతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర 200రోజులు పూర్తి అయిన సందర్భంగా ప్రజా దీవెనలతో, నాయకుల తోడ్పాటు, కార్యకర్తల అండదండలతో టీడీపీ గెలుపుకు, పాదయాత్ర విజయం వైపు నారా లోకేష్ దూసుకుపోవాలని ఆయన ఆకాంక్షించారు.

# బలహీనంగా ఉన్న పిల్లలపై శ్రద్ద పెట్టాలి

**నెల్లూరు అర్బన్, ఆగస్టు 31, ప్రభాతవార్త** అంగన్‌వాడీలలో బలహీనంగా ఉన్న పిల్లలపై ఐసీడీఎస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పౌష్టికాహారం, వైద్య సదుపాయం అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ సూచించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో ఐసీడీఎస్ సీడీపీఓలు సూపర్‌వైజర్లతో అంగన్‌వాడీలలో అమలవుతున్న కార్యక్రమాలపై గురువారం కలెక్టర్ సమీక్ష చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు వచ్చే పిల్లలో బలహీనంగా ఉన్న పిలలను గుర్తించి పౌష్టికాహారం అందించి ఎత్తు బరువు, పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే చిన్న పిల్లల వైద్యునికి చూపించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. అంగన్‌వాడీలకు, ప్రీ స్కూల్‌కు పిల్లలు సక్రమంగా వచ్చే విధంగా చూడాలన్నారు.



90శాతంపైగా హాజరు ఉండాలన్నారు. పిల్లలకు ఇంటి వద్ద కూడా మంచి పౌష్టికాహారం అందించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. బలహీనంగా ఉన్న పిల్లలను చిన్న పిల్లల వైద్యులకు చూపించడంతో పాటు బలవర్ధక ఆహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బర్త్ సర్టిఫికేట్లు ఇప్పించడంతో పాటు ఆధార్ సీడింగ్ చేయాలన్నారు. తల్లులకు, గర్భిణీ స్త్రీలకు టేక్ హోమ్ రేషన్ సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సూపర్‌వైజర్లు, సీడీపీఓలు బాధ్యతాయుతంగా పర్యవేక్షించాలని ప్రతి నెల పదో తేదీలోగా పిల్లల బరువు ఎత్తు తనిఖీ చేసి రిజిష్టర్లు, ఆన్‌లైన్లో నమోదు చేయాలన్నారు. పెరుగుదల సరిగా లేని పిల్లలపై ప్రత్యేక శ్రద్ద చూపించాలన్నారు. రాపూర్ సీడీపీఓ పరిధిలో ముగ్గురు చిన్న పిల్లలకు చెన్నైలో వైద్యులకు చూపించాల్సి ఉందని రాపూరు సీడీపీఓ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా 15 వేల రూపాయలు అందజేస్తామని మంచి వైద్యునికి చూపించి వైద్య పరీక్షలు చేయించాలని సూచించారు. ప్రభుత్వం అందించే ఆహార పదార్థాలు సకాలంలో అంగన్‌వాడీలకు చేరే విధంగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఐసీడీఎస్ పీడీ హేమ సుజనా, ఏపీడీ అనురాధ, సీడీపీఓలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## మర్రిపాడు పోలీస్‌స్టేషన్‌ను తనఖీ చేసిన డియస్పీ



**మర్రిపాడు, ఆగస్ట్ 31, ప్రభాత వార్త:** మర్రిపాడు పోలీస్‌స్టేషన్ను గురువారం ఆత్మకూరు డియస్పీ ఎన్.కోటారెడ్డి తనిఖీ చేశారు . ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా మర్రిపాడు పోలీస్‌స్టేషన్ను తనిఖీ చేశానని, ఈసందర్భంగా స్టేషన్ రికార్డులు పరిశీలించగా అన్ని సక్రమంగా ఉన్నాయన్నారు. స్థానిక ఎస్ఐ విశ్వనాధరెడ్డి, స్టేషన్ సిబ్బంది పనితీరు బాగుందన్నారు. మర్రిపాడు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులందరూ సహకరించాలన్నారు. మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా పోలీసుల దృష్టికి తేవాలన్నారు. స్థానిక స్టేషన్‌లో న్యాయం జరగని బాధితులు తమ దృష్టికి కానీ, నెల్లూరులో ఎస్పీ ఆధ్వర్యంలో జరిగే స్పందన కార్యక్రమంలో కూడా తమ సమస్యలను తెలిపి పరిష్కరించుకోవాలని డియస్పీ తెలిపారు.

# ప్రత్యక్ష పర్యవేక్షణ ద్వారా క్షయ వ్యాధిని నివారించవచ్చు

**కోవూరు , ఆగస్టు31 ప్రభాతవార్త :** ప్రత్యక్ష పర్యవేక్షణ ద్వారా క్షయ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చుని జిల్లా క్షయ , ఎయిడ్స్, కుష్టు నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్కే ఖాదర్‌వలి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధికి సంబంధించి అన్ని ఆస ్పత్రుల్లోనూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ మందులను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.

రెండు వారాలకు మించి దగ్గడం, గళ్ల పడుతున్న వారు తప్పనిసరిగా సమీపంలో ఉన్న ఆస్పత్రుల్లో గళ్ల పరీక్షలు చేయించుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో 2547 టీబీ కేసులు ఉన్నాయని, దీనికి సంబంధించి 15 కేంద్రాలు పనిచేస్తుండగా.. 47 గళ్ల పరీక్ష కేంద్రాలు, 25 ట్రూనాట్ కేంద్రాలు ఈ వ్యాధి నియంత్రణ కోసం పనిచేస్తునానయన్నారు. ఈ వ్యాధికి



సంబంధించిన కేసులను గుర్తించి గళ్ల పరీక్ష చేయించిన ప్రతి ఆశాకు ఒక్కో కేసుకు 500 రూపాయలను ప్రోతానసహక బహుమతిగా వారికి అందజేస్తున్నామన్నారు.

అదేవిధంగా టీబీ వ్యాధి గ్రస్తులకు 500 రూపాయలు విలువ చేసే పౌష్టికాహార కిట్లను దాతల సహకారంతో అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలో కుష్టు వ్యాధి కేసులు తగ్గుముఖం పట్టాయన్నారు. ప్రస్తుతం ఈ వ్యాధి నివారణ కోసం ఆమంచర్లలో 2, రాపూరులో 1 కేంద్రం పనిచేస్తుందన్నారు.

డేమియన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఈ వ్యాధిపై గ్రామాల్లో అవగాహన సదస్సులో పాటు ఈ వ్యాధిని తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ వ్యాధి సోకిన 490 మంది వ్యాధిగ్రస్తులకు అంత్యోగయ కార్డులు, పింఛన్లను అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతినెల మొదటి గురువారం ఈ వ్యాధి నివారణకు సంబంధించి అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలో ఎయిడ్స్ నివారణకు గానూ 10 ఐసీటీసీ కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. ఈ వ్యాధికి సంబంధించి మందులను ఉచితంగా అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఉన్న రెడ్ రిబ్బన్ క్లబ్ ద్వారా ఈ వ్యాధిపై అవగాహన కార్యమ్రాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. డాక్టర్ పెంచలయ్య, డాక్టర్ సలావుద్దీన్, డాక్టర్ వెంకటా చలపతి గౌడ్, డాక్టర్ రవిబాబు, ఎస్టీస్ సత్యనారాయణ, నవీన్‌బాబు, ల్యాబ్ టెక్నీషియన్ ఈ. కేశవులు, సీసీ ఎస్కే షంషుద్దీన్ ఉన్నారు.

## పల్టీలు కొట్టిన కారు ఒకరు మృతి





**కలిగిరి, ఆగష్టు31, ప్రభాతవార్త;** కలిగిరి మండలంలోని నాగసముద్రం, బొమ్మరాజు చెరువు మద్యలో రహదారిపై కారు బోల్తాపడి పువ్వడి మాలకొండయ్య(56) అనేవ్యక్తి మృతిచెందగా ఇద్దరికి స్వల్పగాయాలైనాయి. పోలీసులు, బాదితుని బందువులు తెలిపిన వివరాలప్రకారం వింజమూరు మండలం చౌటపల్లికి చెందిన మృతుని కుటుంభం హైదరాబాద్‌లో స్థిరపడినారు. మృతుడు లారీల బ్రూకర్‌గా పనిచేస్తునాడు. గురువారం హైదరాబాదునుండి స్వగ్రామమైన చౌటపల్లి కి కుటుంబ సమేతంగా కారులో బయలు దేరారు. అందులో మృతుని బార్య, కొడుకు, కూతురు, మనుమడుకూడా ఉన్నారు.కారు కలిగిరినుండి నాగిరెడ్డిపాళెం దాటిన వెంటనే కారువెనుకటైరు ఊడిపోయింది. ఈసమయంలో కారువేగంగా వెళ్తూ కంట్రోలుకాక కొంతదూరం వెళ్లి ముందుచక్రం విరిగిపోయింది.దానితోకారు పల్టీలుకొట్టి పడిపోగా కారు డోర్ విడిపోయి మృతుడు కిందపడి మృతిచెందినట్లు మృతుని బందువులు తెలిపారు.విషయం తెలుసుకొన్న కలిగిరి పోలీసులు కేసునమోదు చేశారు.కలిగిరి సిఐ యండి ఫిరోజ్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ప్రభుత్వ విద్యార్థుల ట్యాబ్‌లు చెడిపోతే సచివాలయాలకు తీసుకెళ్లండి

**నెల్లూరు, ఆగస్టు31 ప్రభాతవార్త-విద్య** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందజేసిన బైజూస్ ట్యాబ్స్ డిస్‌ప్లే సమస్య, సాఫ్ట్‌వేర్ సమస్య మరే ఇతర సమస్య ఎదురైనా వెంటనే ఆయా విద్యార్థులు వారి ట్యాబ్స్‌ను దగ్గరలోని సచ్చివాలయాల్లో ఉండే డిజిటల్ అసిస్టెంట్‌కి గానీ లేదా వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ కు గానీ అందరజేసి తగిన రసీదును తీసుకోవాలని రాష్ట్ర కమిషనర్ కార్యాలయ అధికారి రమేష్ పేర్కొన్నారు. బైజూస్ ట్యాట్‌ల లో లోపాల సరవణ కార్యక్రమంలో భాగంగా ఆయన గురువారం నగరానికి విచ్చేసి నగరంలోని కెఎన్‌ఆర్ పాఠశాలలోని 300మంది విద్యార్థుల టా ్యట్‌లు పరిశీలించారు.



అలాగే బిసి వెల్ఫేర్ పాఠశాల గోలగమూడిలోని 80మంది విద్యార్థుల ట్యాబ్‌లు పరిశీలించి సమస్యలను తక్షణం పరిష్కరించారు. కొందరు విద్యార్థుల ట్యాబ్స్‌లో సాఫ్ట్‌వేర్ సమస్యలు తలెత్తడంతో 20 నూతన ట్యాబ్‌లను అక్కడికక్కడే మారి ్చ విద్యార్థుల సమస్యలను తక్షణం పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇటీవల పంపిణీ చేసిన బైజూస్ ట్యాబ్‌లలో కొన్ని సాంకేతిక పరమైన, మరికొన్ని హార్డ్‌వేర్ సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. వాటిని తక్షనం పరిష్కరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా డ్రైవ్ చేపట్టామన్నారు. విద్యార్థుల ట్యాబ్‌ల్లో సమస్యలు ఉంటే సచ్చివాలల్లో సంప్రదించాలని కోరారు. అనంతరం కెఎన్‌ఆర్ పాఠశాలలో చదువుతూ నేషనల్ మీన్‌మెరిట్ స్కాలర్‌షిప్‌ను సొంతం చేసుకున్న చరిని విద్యార్థికి రూ.5116 బహూకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి కెవిఆర్‌మూర్తి, సమగ్రశిక్ష ఏపిఓ అద్దంకి ప్రసాద్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ లేబర్ డ్రైవ్ సందర్భంగా 8 మంది బడి ఈడు పిల్లలను గుర్తించిన అధికారులు



**నెల్లూరుటౌన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** స్త్రీ శిశు మరియు సంక్షేమ శాఖ మరియు సాధికారత అధికారిణి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు గాంధీ గిరిజన కాలనీలో చైల్డ్ లేబర్ డ్రైవ్ గురువారం నిర్వహించారు. ఈ డ్రైవ్ నందు 8 మంది బడి ఈడు పిల్లలు బడికి పోకుండా ఇంటి దగ్గర ఉండడం జరిగింది. ఈ 8 మంది పిల్లలకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ పిల్లల తల్లిదండ్రులకు కూడా కౌన్సిలింగ్ ఇచ్చి పిల్లలను స్కూల్‌కు పంపాలని తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ జడ్జి కె.వాణి, సమగ్ర బాలల సంరక్షణ అధికారి బి.సురేష్ పాల్గొన్నారు.

# యువమంతన్ మోడల్‌జీ-20 సదస్సు విజయవంతం

**కోవూరు , ఆగస్టు31 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో యువమంతన్ మోడల్ జీ-20 కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రధానే కారణం ఈ సంవత్సరం సెప్టెంబర్ నెలలో జీ-20 సమావేశాన్ని భారతదేశం నిర్వహించడమే కాకుండా మన దేశ ప్రధాని నరేంద్రమోడీ ఈ సదస్సుకు అధ్యక్షత వహిస్తున్నారు. దీనికి సంబంధించి పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పర్యావరణ మంత్రిత్వ శాఖ ప్రతి రాష్ట్రం నుంచి 5 వేలు మోడల్ జీ-20లు నిర్వహించాలని అదేశాలు జారీ చేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి తెలిపారు. అందులో భాగంగా తమ పాఠశాల సమావేశ మందిరంలో మోడల్ జీ-20



కార్యక్రమాన్ని నిర్వహించి లైఫ్ అనే తీమ్ తీసుకుని లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ అనే అంశాన్ని ఈ సమావేశంలో రూపొందించేలా చర్యలు చేపట్టారు. ప్రధానంగా ఈ జీ-20 మోడల్ సదస్సులో ప్రపంచంలోని 20 అగ్రదేశాదినేతల వేషధారణలో ఈ పాఠశాల విద్యార్థినులు పాల్గొని సభను పూర్తిగా రంజింపజేశారు. ముఖ్యంగా అన్ని సభ్యదేశాల మధ్య సమయానుగుణంగా చర్చలు జరుపుతూ అందరినీ భాగస్వాములు చేస్తూ ముందుకు వెళ్లాలని ఈ సదస్సులో తీర్మానించారు. భిన్న ప్రాంతాల్లో భిన్న సంస్కృతులతో నిలయమైన భారతదేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రవర్తిస్తున్నట్లుగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సామాజిక, వైవిధ్యత అన్ని దేశాలను ఒకే తాటిపై తీసుకువచ్చేందుకు ఇటువంటి సమ్మిట్ సదస్సులు ఉపయోగపడతాయని తీర్మానించారు. ముఖ్యంగా సామాజిక సంబంధాలు



మెరుగుపరచుకోవడం ద్వారా దశల వారీగా ఆర్థిక ద్వైత సంబంధాల పురోగాభివృద్ధి సాధ్యమని ఈ సదస్సులో తీర్మానించారు. ఈ సదస్సులో పర్యావరణ పరిరక్షణ, వాణిజ్యం, ఇతర ముఖ్యమైన విషయాలపై వివిధ దేశాధినేతలు చర్చించి ఏకగ్రీవంగా తీర్మానించారు. ఉపాధ్యాయులు మాధవి, కృష్ణవేణి, ఎన్. మూర్తి, దేవసేన, ఉమాదేవి, ప్రభావతి, దేవకుమార్, చంద్రమౌళి, శివజ్యోతి, గీతామాధురి, భారతిదేవిలు ఉన్నారు. ఎమ్పి రంగనాథ్ గౌడ్, ఎంఈవో-2 చెంచులక్ష్మమ్మ సందర్శించి విద్యార్థులను అభినందించారు.

## రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు



**కావలిరూరల్, ఆగస్ట్31, ప్రభాతవార్త:** కావలి మున్సిపాలిటి పరిదిలోని పాతవూరు 8వవార్డు పురపాలక ఉన్నతపాఠశాలలో గురువారం ఎన్.సి.సి క్యాడెట్‌లకు పాఠశాల ఎన్.సి.సికేర్ టేకర్ కె.వి కిరణ్ కుమార్ ఆద్వర్యంలో రక్తగ్రూపు నిర్ధారణాపరీక్షలు నిర్వహించారు.

ఈకార్యక్రమంలో ఆంగ్లభాషా ఉపాద్యాయులు రాఘవరావు పాల్గొని రక్తంలోని గ్రూపులు రక్తదానంగూర్చి అవగాహన కల్పించారు. రక్తకేంద్ర సిబ్బంది పద్మావతి, శేషమ్మలు రక్తగ్రూపు నిర్ధారణా పరీక్షలు చేసి గుర్తింపు జరిపి కార్డులను అందజేశారు.

# టిడిపి కార్యాలయం ఏర్పాటు

**ముత్తుకూరు, ఆగస్టు 31, ప్రభాత వార్త** మండలకేంద్రమైన ముత్తుకూరులో గురువారం టిడిపి కార్యాలయం ఏర్పాటు రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ యువనేత జాతీయ టిడిపి కార్యదర్శి నారా లోకేష్ 200రోజుల్లో 2720కిలో మీటర్లు దిగ్విజయంగా పాదయాత్ర పూర్తి చేశారన్నారు. లోకేష్ నిబద్ధతకు శ్రమకు రాష్ట్ర ప్రజలు పట్టకడుతున్నారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని నాయకులు సూచించారు. టిడిపి పట్ల ప్రధానంగా యువత మక్కువ చేపడం హర్షనీయమన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడం అలవాటుగా మారిందన్నారు. కార్యకర్తలకు తామెప్పుడూ అండగా ఉంటామన్నారు. అనంతరం పొట్టెంపాడు పంచాయతీలోని నక్కల కాల్వ వద్ద మేజర్ డ్రైను అక్రమంగా పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. పనుల్లో కూడా అవినీతి ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయన్నారు. నక్కల కాల్వ మరమ్మత్తుల కోసం 2కోట్ల నుంచి 10కోట్ల వరకు మరమ్మత్తుల పనుల కోసం టెండర్లు పిలవాల్సి ఉండగా ముందుగా ఎవరి అనుమతి తీసుకుని పనిచేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ విషయాన్ని తేలికగా తీసుకోబోమని ఆయన



అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సురేంద్ర, రాధకృష్ణయనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, నాయకులు శ్రీధర్‌రెడ్డి, మల్లిఖార్జున్‌రెడ్డి, శివకృష్ణ, బాబునాయుడు, పట్టణ అద్యక్షులు శంకర్, మత్స్యకార నాయకులు ఏడుకొండలు, రమణయ్య, ఎల్లయ్య, పార్లపల్లి శ్రీనివానులు రెడ్డి, విజయుల్ రెడ్డి, మదనవర్తి శ్యామ్‌రెడ్డి, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గులించర్లలో ఆర్వోవాటర్ ప్లాంట్ ప్రారంభం



**సైదాపురం, ఆగష్టు 31,ప్రభాతవార్త** : మండల పరిధిలోని గులించర్ల గ్రామంలో స్నేహఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్ణ వేములరెడ్డి కాంతమ్మల జ్ఞాపకార్ధం గ్రామ సర్పంచ్ స్వర్ణ నాగలక్ష్మీ, పుల్లారెడ్డి దంపతులు వారి సొంత ఖర్చులతో సుమారు రూ.7లక్షలతో ఆర్వోవాటర్ కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాగలక్ష్మి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సురక్షిత మంచినీరు అందించాలన్న ఉద్దేశంతో సొంత ఖర్చులతో ఈ వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అలాగే వృధా నీరు పైపుల ద్వారా అక్కడక్కడ తొట్లు నిర్మించి పశువులకు నీరు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఇంద్రారెడ్డి, పెద్ద పుల్లారెడ్డి, శ్రీనివాసులు, రామ్మోహన్, వెంకటరమణయ్య, భాస్కర్, లక్ష్మీనరసయ్య, శివచంద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్దే లక్ష్యంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన



**సైదాపురం, ఆగష్టు 31,ప్రభాతవార్త** : రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పోతేగుంట, కోమటికుంటరాజుపాలెం గ్రామ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ లబ్దిదారులకు బుక్‌లెట్‌ను అందించారు. అలాగే ప్రజలు చెప్తున్న సమస్యలు తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ గుంటమడుగు శ్రీనివాసరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు వరదబండి ప్రభాకర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ వెంకటరత్నయ్యరాజు, నాయకులు శ్రీనివాసులురాజు, శంకర్‌రాజు, రామ్‌గోపాల్‌రెడ్డి, శివకుమార్, సుబ్బారెడ్డి, శివారెడ్డి, వివేక్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ తవ్వకాలపై అటవీశాఖ అధికారులు దాడులు



**సైదాపురం, ఆగష్టు 31,ప్రభాతవార్త** : మండల పరిధిలోని తోకలపూడి గ్రామ సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్న వాహనాలపై నెల్లూరు అటవీశాఖ రేంజర్ ఎస్.మాల్యాద్రి తన సిబ్బందితో కలిసి గురువారం ఉదయం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఒక జేసీబీ, ట్రాక్టర్, హోండా షైన్ టూవీలర్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రేంజర్ మాల్యాద్రి మాట్లాడుతూ తోకలపూడి రిజర్వు ఫారెస్టులో కొంత మంది వ్యక్తులు యంత్రాలతో అక్రమ తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్నారని పక్కా సమాచారం రావడంతో జిల్లా అటవీశాఖ అధికారి ఆవుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి మెరుపుదాడులు నిర్వహించి జేసీబీ, ట్రాక్టర్, హోండా షైన్ బైక్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. సైదాపురం మండలంలో ఎవరైనా అటవీప్రాంతంలోకి ప్రవేశించి యంత్రాలతో అక్రమ తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తే వారిపై ఉక్కుపాదం మోపి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో మర్లపూడి సెక్షన్ అధికారి అమీనయ, ఎఫ్‌డీఓ గిరిజాకుమారి, రవికుమార్, రాజ
ేంద్ర, మనోజ్ తదితరులు ఉన్నారు.

## మినీ లారీ బోల్తా ...

**వరికుంటపాడు,ఆగష్టు 31,ప్రభాతవార్త** : వేగంగా వెళ్తున్న మినీ లారీ గెదెను తప్పించబోయి అదుపు తప్పి బోల్తా పడిన ఘటన గురువారం 565 వ జాతీయ రహదారి పై చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గుంటూరు నుండి థంప్స్ లోడుతో మైదుకూరు కు వెళుతుండగా వరికుంటపాడు ఎంపిడిఓ కార్యాలయ సమీపంలోకి వచ్చేటప్పటికి గెదె అడ్డురావడంతో తప్పించబోయి,అదుపు తప్పి మినీ లారీ బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ కు ,క్లీనర్ లకు స్వల్ప గాయాలైయ్యాయి.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్ళి ప్రమాద తీరును పరిశీలించారు.

## చలో విజయవాడకు అనుమతులు లేవు ...
## నోటీసులు అందజేసిన పోలీసులు

**వరికుంటపాడు,ఆగష్టు 31,ప్రభాతవార్త** : వైనాట్ ఓపీఎస్ నినాదంతో ప్రభుత్వం పై సమరానికి పూనుకొని సెప్టెంబర్ 1 వ తేదిన చలో విజయవాడ కార్యక్రమానికి ఎపి సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఇచ్చిన పిలుపుమేరకు మండలంలో పని చేసే సీపీఎస్ ఉద్యోగులు ఎవ్వరు వెళ్ళటానికి అనుమతులు లేవంటూ 40 మంది ఉద్యోగులకు గురువారం పోలీసులు నోటీసులు జారీ చేశారు.ఉపాధ్యాయులు,మండల పరిషత్ కార్యాలయం,తహశీల్దార్ కార్యాలయంలో పని ఓపీఎస్ ఉద్యోగులు శుక్రవారం విధులకు హాజరుకావాలనీ,చలో విజయవాడ కు పోము అని లిఖితపూర్వకంగా నోటీసులు అందజేశారు.

## కాలనీలో సమస్యలు పరిష్కరించాలని వినతి



**చేజర్ల,ఆగస్ట్31,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చేజర్లలో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ 9వ వార్డు సభ్యురాలు సోమవరపు సంగీత వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యాలయంలో గురువారం వార్డు సభ్యులతో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికి కూడా మా కాలనీలో రోడ్లు, డ్రైనేజీ అసంపూర్తిగా ఉన్నాయన్నారు. కాలనీలో విద్యుత్ దీపాలు లేవన్నారు. తాగునీటికి సంబంధించి పైప్‌లైన్ చేతిపంపు మరమ్మత్తులు చేపట్టడం లేదన్నారు. ప్రతి సాధారణ సమావేశంలో ప్రతిసారి తమ కాలనీ అభివృద్ధికి సహకరించడం అంతంతమాత్రమేనన్నారు. ఇకనైనా స్పందించి అధికారులు, పాలకులు మండల నాయకులకు వివరిస్తూనే ఉన్నామన్నారు. ఇకనైనా స్పందించి అధికారులు, పాలకులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిపి తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## 5రోజులపాటు కొండబిట్రగుంట రైల్వేగేటుమూత




**బిట్రగుంట,ఆగస్ట్31,ప్రభాతవార్త** : బోగోలు మండలం కొండబిట్రగుంట మార్గానికి జాతీయరహదారినుండి వెళ్ళే మార్గంలోవున్న 146రైల్వేగేటు మరమ్మత్తులు కారణంగ 5రోజులపాటు మూతవేస్తున్నట్లు రైల్వే ఇంజనీరింగ్ అదికారులు తెలిపారు.ఈనెల31నుండి సెప్టంబర్‌నెల4వతేదీ వరకు ఈగేటుమూసివుంటుందని కావున కొండబిట్రగుంట మార్గానికివెళ్ళే ప్రయాణీకులు,భక్తులు ప్రత్యామ్నాయ మార్గాలలోవెళ్ళి తమకు సహకరించాని అయన కోరారు.అయితే ఇదిఇలావుండగపర్వదినాల సమయంలో గేటుకు మూతవేసి మరమ్మత్తులు చేపట్టడంవల్ల పలువురు అసహనం వ్యక్తంచేస్తున్నారు.

## గోవిందనామస్మరణంతో మారుమ్రోగిన బిలకూటక్షేత్రం



**బిట్రగుంట,ఆగస్ట్31,ప్రభాతవార్త** : బోగోలు మండలం కొండబిట్రగుంటలోని ప్రసిద్ద పుణ్యా క్షేత్రమైన శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్తానంలో గురువారంరాత్రి నిజశ్రావణమాస పౌర్ణమి సందర్బంగ శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి గరుడసేవ అత్యంత వైభవంగ నిర్వహిం చారు.గరుడసేవ సందర్బంగ కొండబిట్రగుంట బిలకూటక్షేత్రం గోవిందనా మస్మరణంతో మారుమ్రోగింది. గరుడ సేవ ఉత్స వానికి ఉభయకర్తలుగ స్వర్గీయ మాజీ పార్లమెంటు సభ్యుడు మాగుంట సుబ్బరామిరెడ్డి కుమారుడ ుమాగుంట విజయ్‌రెడ్డి దంపతులు వ్యవహరిం చారు.ఈ ఉత్స వంలో అదికసంఖ్యలో భక్తులు పాల్గొని గరుడవా హనంపైవున్న శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుని దర్శించుకొని తన్మయత్నం చెందారు.ఉత్స వానికి హాజరైన భక్తులకు దర్మకర్త లమండలి శ్రీ రాంమాల్యాంద్రి ఆలయ ఇ.ఒ అరవ రాధాకృష్ణ స్వయంగ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఎలక్ట్రిక్ బైక్ జోన్‌ను ప్రారంభించిన ఎం.ఎల్.ఎ ప్రతాప్‌కుమార్‌రెడ్డి




**కావలిరూరల్,ఆగస్ట్31,ప్రభాతవార్త**:కావలి మున్సిపాలిటి పరిధిలోని మద్దూరుపాడు క్రాస్‌రోడ్‌వద్ద ఆర్,కె డాబా అదినేత కున్నం వెంకటకృష్ణారెడ్డి ఆద్వర్యంలోగురువారం ఆర్.కె ఎలక్ట్రిక్ బైక్‌జోన్‌ను కావలి ఎం.ఎల్.ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రారంబించారు.బైక్‌జోన్ అదినేత కున్నం వెంకటకృష్ణారెడ్డి ఎం.ఎల్.ఎనుసాదరంగ ఆహ్వానించి ఆయనకు పూలబొకే అందజేసి దుశ్శాలువా పూలమాలలతో ఘనంగ సత్మరించారు.అనంతరం పూజాకార్యక్రమాలలో పాల్గొన్న ఎం.ఎల్.ఎరామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తొలుతగ బైక్‌ను కొనుగోలు చేసినవారికి బైక్‌కీని అందజేశారు.ఈసందర్బంగ ఎం.ఎల్.ఎ మాట్లాడుతు కాలుష్య నివారణకు ఎలక్ట్రిక్‌బైక్ ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రస్తుతం పెట్రోలురేట్లు అదికంగ వున్నందున సామాన్యుడుకి ఎలక్ట్రికల్ అందుబాటులో వున్నదున ఎంతో ఉపయోగమాన్నరు ఈ బైక్‌లు పర్యావరణాన్ని కాపాడుతాయని తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందుతారని తెలిపారు.ఇన్ని ఉపయోగాలున్న ఎలక్ట్రికల్ బైక్‌షోరూమ్‌ను కావలిలోప్రరాంబించిన కున్నం వెంకటకృష్ణారెడ్డి అభినందించారు .ఈ కార్యక్రమంలో వై.సి.పినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటిగుంటను శుబ్రం చేయుటకు అనుమతించగలరు



**కావలిరూరల్,ఆగస్ట్31,ప్రభాతవార్త**: తమగ్రామంలోని అవసరాలకు అవసరమైన నీటిగుంటను శుబ్రంచేయుటకు కావలి ఆర్.డి.ఒ శీనానాయక్‌ను కావలి రూరల్‌మండలం చౌదరిపాళెం గ్రామస్తులు గురువారం కలసి వినతిపత్రం అందజేశారు.ఈసందర్బంగ గ్రామస్తులు మాట్లాడుతు గ్రామాన్ని అనుకొ నివున్న నీటిగుంటద్వారగ్రామ అవసరాకు పశువులు త్రాగేందుకు ఇతరఅవసరాకు ఉపయోగి ంచుకుంటున్నామని గత నాలుగు ఏళ్ళగ ఈగుంటలో నీరు నిల్వవుండడంతో దుర్వాసన వెదజల్లు తుందని నీరు రంగుమారి కలుషితంగ తయారయ్యాయని అన్నారు.ఈగుంటలోని నీరుతొలగించి గుంటను ఆరబెట్టుకొని మరలా నీటిని నింపుకునేందుకు సిద్దంగవుండగ ఎవరో ఆర్.డి.ఒకు,మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదుచేయగ గుంటలో నీటిని తొలగించవద్దని ఆదేశించడం జరిగింది.వెంటనే చౌదరిపాళెం వాసులు మున్సిపల్ కమీషనర్‌ను కలసి కలుషిత నీటివైనంపై ఆయనదృష్టికి తీసుకుపోయారు.ఆర్.డి.ఒ నీటిని పరిశీలించి గ్రామస్తులకు అవసరమనుకుంటే నీటిని తొలగించే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో చౌదరిపాళెం గ్రామస్తులు పాల్గొన్నారు.

## కందుకూరు పరిశీలకులుగా ముగ్గురు కమిటీ ఏర్పాటు

**కందుకూరు,ఆగస్టు31,ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికలను దృష్టిపెట్టుకుని అభ్యర్థిత ఖరారు,పార్టీ బలోపేతం,ఇతరఇతర అంశాలను దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ముగ్గురు పేర్లతో కూడిన కమిటీని నీయమించారు.ఈ మేరకు బుధవారం సాయంత్రం జరిగిన సమావేశంలో ఆయన ప్రకటన చేశారు.కందుకూరు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం గురువారం జరిగింది.అనేక అంశాలపై చంద్రబాబు మాట్లాడారు.తదనంతరం మాజీ పార్లమెంట్ సభ్యులు కె.నారాయణ,శాసనమండలిసభ్యులు రామ్‌గోపాల్‌రెడ్డి,శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్‌ను కందుకూరు నియోజకవర్గ పరిశీలకులుగా నియమించామని చెప్పారు.వారు నియోజకవర్గంలో పార్టీ బలోపేతం,నాయకుల వ్యవహారశైలి,ఇతరితర అంశాలను పరిగణలోకి తీసుకుని అదిష్టానానికి అందిస్తారు.రెండు నెలల్లోగా వారు పరిశీలించి నివేదిక అందించాల్సి ఉంది.

## యువగళం పాదయాత్రకు మద్దతుగా ర్యాలీ



**ఉలవపాడు,ఆగస్టు31,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన ఉలవపాడులో మాజీ శాసనసభ్యులు దివి శివరాం ఆధ్వర్యంలో పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ నాయకుడు నారా లోకేష్ యువగళం పాదయాత్ర 200రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలపార్టీ శ్రేణులతో కలిసి ఉలవపాడులో పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉన్న సాయిబాబా మందిరం నుండి ప్రారంభించి మండల కేంద్రంలో కొనసాగించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు.

## గృహసారధులు ఇన్స్యూరెన్స్ నమోదు



**ఉలవపాడు,ఆగస్టు31,ప్రభాతవార్త:** ఉలవపాడు మండలంలోని రామాయపట్నం సచివాలయ పరిధిలోని సచివాలయ కన్వీనర్లకు, గృహసారధులకు వైసీపీ కల్పిస్తున్న జీవిత భీమా నమోదు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో జేసిఎస్ మండల కన్వీనర్ వెలిచర్ల ధనకోటి మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లకు అనుసంధానంగా ఉన్న గృహసా రధులకు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భరోసా కల్పిస్తూ జీవిత భీమా రూపొంది ంచారని,ఈ జీవిత భీమాను సచివాలయ కన్వీనర్లు,గృహసారధులు తప్పకుండా సద్విని యోగం చేసుకోవాలని, గ్రామంలో క్షేత్రస్థాం ుులో వైసీపీని బలోపేతం చేయాలని,ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలందరూ గౌరవ ముఖ్యమంత్రికి మద్దతు తెలపాలనే విధంగా ప్రయత్ని ంచాలన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు జమ్ము మాధవ,వెంకటేశ్వరరెడ్డి,గృహసారధులు,పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ



**ఉలవపాడు,ఆగస్టు31,ప్రభాతవార్త:** ఉలవపాడులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రైమరీ స్కూల్ కాంప్లెక్స్‌ను ఎంఈఓ యం.వి.వి ప్రసాద్‌రావు గురువారం సందర్శించారు.ఉపాధ్యాయులకు పాఠ్యబోధనపై తగు సూచనలు చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరరావు కాంప్లెక్స్ సెక్రటరీ డి.వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం వీరేపల్లి ఏపి మోడల్ స్కూల్‌ను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావుకు సూచించారు.అదేవిధంగా రామాయపట్నం ప్రభుత్వ పాఠశాలను ఎంఈఓ 2 పివి రమణయ్య సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.పాఠశాలలో 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని అక్కడి ఉపాధ్యాయులకు సూచించారు.

## నేడు వాలంటీర్ల తో సమీక్ష సమావేశం

**వరికుంటపాడు,ఆగష్టు 31,ప్రభాతవార్త** : మండలంలోని అన్ని పంచాయతీల్లో ఉన్న అందరూ వాలంటీర్ల తో శుక్రవారం సమీక్ష సమావేశాన్ని ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి నిర్వహించనున్నారనీ జెడ్పిటీసీ సభ్యులు రావెళ్ళ నాగేంద్ర,మండల పార్టీ కన్వీనర్ అంద్రా బాలగురవారెడ్డి లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమము మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో జరుగుతుందనీ కాబట్టి మండలంలోని వాలంటీర్లు ,సచివాలయ సిబ్బంది తప్పక హాజరుకావాలనీ కోరారు.

## వాలంటీర్ల సమావేశంలో మేకపాటి



**కలిగిరి, ఆగష్టు31, ప్రభాతవార్త;** దేవంలో ఏముఖ్యమంత్రి చేపట్టని వాలెంటీర్ల వ్యవస్థను మన ముఖ్యమంత్రి జగన్మోహన్ ఏర్పాటు చేసి ప్రజలకు ఇంటివద్దకేప్రభుత్వపథకాలు చేరవేస్తున్నారని ఉదయగిరి వైసిపి ఇన్చార్జీ మేకపాటి రాజగోపాలరెడ్డి తెలిపారు. గురువారం కలిగిరి లోని ఆవులరమణారెడ్డి కల్యాణమండపంలో వాలెంటీర్ల సమావేవం జరిగింది. ఈసమావేశానికి మండలంలోని అన్ని సచివాలయాల పరిదిలోని వాలెం టీర్లు, పంచాయితీ కార్యదర్శిలుపాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముక్య అతిదిగా పాల్గొన్న రాజగోపాలరెడ్డి మాట్లాడుతూ వాలెంటీరు వ్యవస్త దేశానికే ఆదర్శంగా నిలిసిందన్నారు. ఇలాంటి కార్యక్రమం దేవంలో మరెక్కడా లేదన్నారు. పార్టీల కతీతంగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడానికి మన ముఖ్యమంత్రి సచివాలయ వ్యవస్తను తీసుకువచ్చారన్నారు. వారికి అనుబందంగా ప్రజలకు మరింత మేలు చేకూరాలనే విందగా ప్రతి 50కుటుంబాలకు ఒక వాలెంటీరు చొప్పున వాలెంటీరు వ్యవస్తను తీసుకువచ్చి ప్రజలకు ప్రభుత్వ పథకాలు ఇంటివద్దకే చేరవేస్తున్నారు. ఇంతటి బృమత్తర కార్యక్రమాన్ని పేదలకు చేరవేస్తున్న వాలెంటీర్లను మనస్పూర్తిగా అబినందిస్తున్నాన్నారు.సచివాలయ వ్యవస్తవల్లకాని , వాలెంటీర్ వ్యవస్త వల్ల పార్టీల కతీతంగా ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.వాలెంటీర్లు కూడా కష్టానికి తగ్గ పలితం ఆశించడం లేదని గౌరవ వేతనంకింద పనిచేస్తున్నారన్నారు. అయితే వాలెంటీర్లకు మంచి చేయలనే తలంపుమన ముఖ్యమంత్రి మదిలో ఉందన్నారు. ఎన్నికల నాటికి కానీ ఎన్నికల అనంతరం కానీ వాలెంటీర్లకు నెలకు రు. 10ఏల రూపాయలు ఇచ్చే ఆలోచనజరుగుతుందని అది త్వరలో నెరవేరుతుందన్నారు.ే ప్రతిపక్షాలు ఉనికి కోసం వాలెంటీరన వ్యవస్తపై, ప్రభుత్వంపై లేనిపోని మాటలు మాట్లాడుతున్నారన్నారు. ఏముఖ్య మం త్రీచేయని విదంగా ప్రతిమండలానికిఅనేక కోట్ల రూపాయ నిదులిచ్చి రాష్ట్రాన్ని అబివృద్ది పదంలో నడుతున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారుప్రతిమండలానికి కోట్లాదిరూపాయలతో అబివృద్ది జరిగిందని తెలిపిన మేకపాటి ఒక్క కలిగిరి మండలానికే రు.175కోట్లు నిదులు అందజేయడం జరిగిందన్నారు.మరికొంత నిదులతో ఉదయగిరి నియోజకవర్గంలోని ప్రతి సచివాయానికి ఇప్పటికు రు. 20లోలతో అబివృద్ది పనులు జరిగాయని మరియొక సారి రెండవ విడతగా ప్రతి సచివాలయానికి మరో20లోలు రాపనున్నాయన్నారు.వాలెంటీర్లు వచ్చే ఎన్నికల సమయంనాటికి మరింతగా కష్టపడి పనిచేయాలని రాబోయె2024లో ముఖ్యమంత్రిగా జగన్మోహనప్రడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో కలిగిరి జడ్పీటీసి సబ్యులు పాలూరు మాల్యాద్రిరెడ్డి పార్టీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి,వైసిపి నాయకులు, యంపిడిఓ కళాదర్రావు, అన్ని పంచాయితీల కార్యదర్సిలు పాల్గొన్నారు.

## ఘనంగా అప్పికట్ల జోసెఫ్ వర్ధంతి సభ



**నెల్లూరుటౌన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు, మొదటి పార్లమెంటేరియన్ అప్పికట్ల జోసెఫ్ 27వ వర్ధంతి సభను స్థానిక అంబేద్కర్ భవన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ హక్కుల వేదిక నాయకులు విజయకుమార్ అధ్యక్షత వహించిన ఈ వర్ధంతి సభకు ముఖ్య అతిథిగా డా॥ కలివెల ఎలీషా కుమార్ పాల్గొని తన స్ఫూర్తిదాయక ఉపన్యాసం ఇచ్చారు. అంటరానితనం, ఆర్థిక అసమానతలతో సతమతమతవుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూ.. మరోవైపు అణగారిన వర్గాల అభ్యుదయం కోసం కృషి చేసిన ధన్యజీవి అప్పికట్ల జోసెఫ్ అన్నారు. యవ్వనప్రాయంలోనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జోసెఫ్ అనేకసార్లు జైలు జీవితం గడిపారన్నారు. తొలి పార్లమెంటులో రాజ్యసభ సభ్యునిగా ఆయన బడుగు బలహీన వర్గాల బాగు కోసం పాటుపడ్డారని లీడ్ క్యాప్ చైర్మన్‌గా పని చేశారన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్‌తో తనకున్న సన్నిహిత సంబంధంతో విజయవాడకు రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయించి అభివృద్ధికి బాటలు వేశారన్నారు. శాసనమండలి సభ్యునిగా విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. నిజాయితీపరుడైన ఆయన అడుగు జాడల్లో తన బిడ్డలు భరత్‌భూషణ్, వల్లభాయ్‌పటేల్ లాంటి వారు నేడు సమాజంలో ఆపన్నులను ఆదుకుంటూ తండ్రికి తగ్గ తనయులుగా కీర్తించబడుతున్నారు. ఇటువంటి ఆదర్శ నాయకుని జీవిత చరిత్రను పుస్తకరూపంలో ప్రతి ఒక్కరికీ అందుబాటులో తీసుకురావాలి అని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సితారి రత్నయ్య, కుడుముల సుబ్బారావు, పందిటి సుబ్బయ్య, దేగా రవిరాఘవేంద్ర, వెంకటరావు, బుల్లార్డ్ ప్రేమ్‌కుమార్, విశ్రాంత సంక్షేమ అధికారి షేక్ ఖాసిం, నరసింహులు, నరసయ్య, శులామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేకపాటి రాజగోపాల్‌రెడ్డి విస్తృత పర్యటన



**ఉదయగిరి ఆగష్టు 31 ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని పలు ప్రాంతాలలో నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి విస్తృత పర్యటనలు నిర్వహించారు. ఉదయగిరి ఎంపిపి మూలే పద్మజా వినయ్‌రెడ్డి నివాసంలో మండలానికి చెందిన కొంతమంది నాయకులతో సమాలాచనలు చేసి భవిష్యత్తు కార్యచరణ మీద నాయకులు సూచనలు చేశారు. అనంతరం కొట్టాలపల్లి గ్రామంలో దేవసాని వారి వివాహానికి హజరై వదువరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు పోలే వినయ్‌రెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, తదితరులతోపాటు వైసిపియువనేత మేకపాటి అభినయ్‌రెడ్డి పాల్గొన్నారు.

## జనసేన ఆద్వర్యంలోఉచిత మెగా వైద్యశిబిరం



**బుచ్చి ఆగష్టు 31 ప్రభాతవార్త:** జనసేన పార్టీ ఆద్వర్యంలో కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా డాక్టర్ కత్తి తిరుమల ( జనసేన రాష్ట్ర డాక్టర్ సెల్ ప్రధానకార్యదర్శి) బుచ్చిరెడ్డిపాళెం రాఘవరెడ్డి కాలనీ నందు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ప్రజలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పూసల లక్ష్మీ మల్లేశ్వర్, మాదవ్, సురేష్, సుదీర్, సాయికృష్ణా, అభిలాష్, అభి పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు



**ఉదయగిరి ఆగష్టు 31 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని పలు గ్రామాలలో రాఖిపౌర్ణమి వేడుకల ఘనంగా నిర్వహించారు. కులమతాలకు అతీతంగా అన్నా చెల్లెళ్ళ అనుబందానికి ప్రతీకగా ఈ పండగను ఘనంగా చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవాన్ష్ తన అక్క ఆగ్యా రాఖి కట్టి సోదరప్రేమను పండుగ వాతావరణంలో జరుపుకోవడం జరిగింది.

## స్టాంప్ వెండర్ల నిరసన



**ఉదయగిరి ఆగష్టు 31 ప్రభాతవార్త:** ఉదయగిరి రిజిష్టేషన్ కార్యాలయం నందు స్టాంప్ వెండర్లు ఆందోళన చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు రిజిష్టేషన్లకు కొత్తసాఫ్ట్‌వేర్ విధానాన్ని తీసుకొని రావడం వలన తాము ఉపాధీ కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకొని వచ్చిన కార్డుప్రైమ్ 2.0 పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్ డాక్యుమెంటేషన్ చేయడం వలన వెండర్లు కంప్యూటర్ ఆపరేటర్లు ,రైటర్లు రోడ్డున పడతామని తెలిపారు. కొన్ని లక్షల మంది జీవితాలు పోతాయని ప్రభుత్వం తమను ఆదుకోవాలని ఈ విధానాన్ని వెంటనే తొలగించి తమకు న్యాయం చేయాలని కోరారు. వినతి పత్రాన్ని రిజిస్టారుకు అందించి తమ నిరసన తెలిపారు.

## 108 వాహనంలో మహిళ ప్రసవం

**వరికుంటపాడు, ఆగష్టు 31, ప్రభాతవార్త :** పురిటి నొప్పులతో అల్లాడుతున్న మహిళ ను ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా ఆ మహిళ 108 వాహనంలోనే ప్రసవించిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల మేరకు వరికుంటపాడు మండల పరిధిలోనీ పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సంగీత అనే మహిళ పురిటి నోప్పులు రాగా చికిత్స కోసం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గం మధ్యలో గండిపాళెం వద్దకు వెళ్ళేసరికి నొప్పులు ఎక్కువ కావడంతో ఈఎంటీ రాజఖాన్ ,పైలెట్ లు మసూద్ లు 108 వాహనంలోనే కాన్పు చేశారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉండడంతో సమీపంలోని వైద్యశాలలో అడ్మిట్ చేశారు. కాన్పు చేసిన 108 సిబ్బంది కి సంగీత కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు ప్రశంసించారు.

## అనారోగ్యంతో వ్యవసాయ సహాయకుడు మృతి

**అనంతసాగరం, ఆగస్ట్31, ప్రభాతవార్త:** మండలంలోని పాతాళపల్లి గ్రామంలోని రైతు భరోసాకేంద్రంలో వ్యవసాయ సహాయకుడిగా విధులు నిర్వహిస్తున్న మినకల మురళి(24) గురువారం అనారోగ్యంతో కడప రిమ్స్ హాస్పెటల్లో మృతిచెందాడు. మురళి మృతి పట్ల మండల వ్యవసాయాధికారి కె.శ్రీధర్‌రెడ్డి , మండల వ్యవసాయ సహాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మురళి స్వస్థలం మర్రిపాడు మండలం సింగనపల్లి గ్రామం.

## ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి గిరిధర్‌రెడ్డిలకి రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు



**నెల్లూరు ఆగష్టు 31, ప్రభాతవార్త-వైద్యం:** రాఖీ పండుగను పురస్కరించుకుని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం నెల్లూరు రూరల్ శాసనసభ్యుడు, రూరల్ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలకు బ్రహ్మకుమారీలు రాఖీ కట్టారు.

## ఘనంగా హనీగ్రూప్స్ సంస్థ భూమిపూజ



**నెల్లూరు, ఆగస్టు31 ప్రభాతవార్త-విద్య:** నగరంలోని స్థానిక మధర్‌ల్యాండ్ స్మార్ట్ సిటీ లోప్రముఖ నిర్మాణ రంగ సంస్థ అయిన హనీగ్రూప్స్ వారి విల్లా కంస్ట్రక్షన్ కోసం గురువారం భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద్బంగా సంస్థ జిల్లా బిఎం శరత్ మాట్లాడుతు ఇప్పటికే తమ సంస్థ ఆంధ్రా, తెలంగాణా, కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాల్లో నిర్మాణ రంగంలో అనేక ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. ప్రస్తుతం మధర్‌ల్యాంట్ స్మార్ట్ సిటీలో విల్లాన నిర్మాణం చేపట్టం జరుగుతుందన్నారు. అత్యల్ప దరలకే నాణ్యమైన విల్లాలను ప్రజలకు అందించేందుకు కృషిచేస్తున్నామన్నారు. జిలా ప్రజలు తమను ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్‌సిటీ అధినేతలు మహేంద్ర రెడ్డి , అజంత్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొని భూమిపూజ గావించి లాంచనంగా నిర్మాణ పనులు ప్రారంభించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో టీబీ పరీక్షలను పెంచాలి



**కోవూరు , ఆగస్టు31 ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగనయన కేంద్రాలతో పాటు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా టీబీ పరీక్షలను పెంచాలని జిల్లా కుష్టు, క్షయ, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్‌కే ఖాదర్‌వలి తెలిపారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ప్రయోగశాలను గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి రోజు ఏయే రక్త పరీక్షలు వస్తున్నాయి వాటికి సంబంధించిన వివరాలు రిజిస్టర్‌లో తప్పక నమోదు చేయాలని సూచించారు. క్షయ వ్యాధికి సంబంధించి గళ్ల పరీక్షలను నిశితంగా పరిశీలించి వారి పూర్తి వివరాలను ఒక ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ పెంచలయ్య, ఎస్టీస్ సత్యనారాయణ, నవీన్‌బాబు, ల్యాబ్ టెక్నీషియన్ ఈ. కేశవులు, తదితరులు ఉన్నారు.

## జీ-20 సదస్సు ద్వారా అనేక ప్రయోజనాలు




**కోవూరు , ఆగస్టు31 ప్రభాతవార్త :** జీ-20 సమ్మిట్ సదస్సు ద్వారా విద్యార్థులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని డిప్యూటీ డీఈవో ప్రసన్నలక్ష్మి అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో గురువారం యువమంతన్ మోడల్ జీ-20సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని అగ్రదేశాలు 20 దాకా కలిసి దానికి అధ్యక్షుడిగా మన భారత ప్రధాని నరేంద్రమోడీని ఎన్నుకోవడం భారతదేశానికి ఎంతో గర్వకారణం అన్నారు. అదేవిధంగా చంద్రయాన్-3 ని విజయవంతం చేసి భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పిన ఇస్రో శాస్త్రవేత్తలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఇటువంటి సదస్సుల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సదస్సును విజయవంతం చేసేలా దృష్టి పెట్టేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, ఉపాధ్యాయులను అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, ఉపాధ్యాయులు ఉన్నారు.

## భవిష్యత్ గ్యారంటీ - ఇది బాబు ష్యూరిటీ



**వింజమూరు, ఆగస్ట్31, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుండి తెలుగుదేశంపార్టీ ఆదేశాల మేరకు చేపడుతున్న భవిష్యత్‌గ్యారంటీ-ఇదిబాబు ష్యూరిటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక విఆర్ ఫంక్షన్ ప్లాజాలో మండల స్థాయి టిడిపి నాయకులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకొని తెదేపా అనేక కార్యక్రమాల ద్వారా ఈ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గ పాలనను వివరించేందుకు సమాయత్తమవుతున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికార పార్టీ చేస్తున్న అరాచకాలకు స్వస్తి పలికేందుకు ప్రజలను చైతన్యవంతుల్ని చేయడమే పార్టీ లక్ష్యమన్నారు. అధికారపార్టీ రాష్ట్ర ప్రభుత్వ నిధులతో వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని వారిని వైసిపి కార్యకర్తలుగా వినియోగించుకుంటుందన్నారు. వాలంటీర్లు చేస్తున్న అరాచకాలను , వైసిపి చేస్తున్న దుర్మార్గాలను ప్రతి ఇంటా టిడిపి తరపున ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో కుటుంబ సాధికారిక సారధులను ఏర్పాటు చేశారన్నారు. ప్రతి 100ఓట్లకు ఒక సారధిని నియమించి వారి ద్వారా టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి అందే సంక్షేమాన్ని వివరిస్తూ పార్టీ శ్రేయోభిలాషులుగా మార్చడం ఉద్దేశమన్నారు. వింజమూరు మండలంలో గతమెన్నడూ జరగని విధంగా ప్రస్తుత అధికార పార్టీలోని నాయకుల వింతపోకడలు చూడాల్సి వస్తుందన్నారు. ఏ అధికారంతో ఉదయగిరి వైసిపి ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మండల కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తాడని ప్రశి ్నంచారు. సమావేశానికి స్థానిక ఎంపిడిఒ ఏర్పాట్లు ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఇటీవల వింజమూరులో పట్టపగలే ఒక కానిస్టేబుల్ మెకానిక్‌పై దాడిచేసిన విషయం తెలిసిందేనన్నారు. గతంలో ఒక అధికారి ఆదాయం కోసం చేసిన వ్యాపారాల్లో పొరపొచ్చాలు రావడంతోనే దాడి జరిగిందన్నారు. ఈ విషయమై ఎస్ఐని ఉదయగిరి వైసిపి ఇన్‌చార్జ్ రాజగోపాల్‌రెడ్డి ఎదుటనే నాయకులు నిలదీయడం సిగ్గుచేటన్నారు. అధికారులు నిక్కచ్చిగా పనిచేస్తే ఇలాంటి అవమానాలు పడాల్సి న అవసరం లేదన్నారు. ఏప్రభుత్వం అధికారంలో ఉన్నా అధికారులు వారి నిబంధనల మేరకు నడుచుకోవాలన్నారు. రానున్న రోజుల్లో వైసిపి అధికారంలోకి వస్తే ప్రభుత్వ కార్యాలయాల పేర్లు తుడిచేసి వైసిపి కార్యాలయాలుగా మారుస్తారన్నారు. కావున ప్రజలు చైతన్యవంతులై 2024ఎన్నికల్లో టిడిపి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా టిడిపి నాయకులు చల్లా వెంకటేశ్వర్లు , దంతులూరి వెంకటేశ్వర్లు, మాజీ మండల కన్వీనర్లు గూడా నరసారెడ్డి, యన్నం రామచంద్రారెడ్డి, యువనాయకులు గణపం సుదర్శన్‌రెడ్డి , కోడూరు నాగిరెడ్డి, చల్లా శ్రీనివాసులు, గురజాల వాసునాయుడు, సీనియర్ నాయకులు యారం కృష్ణయ్య, పాములపాటి మాల్యాద్రి, వెంగయ్య, శ్రీనివాసులు, షేక్ మహబూబ్‌బాషా, గూడూరు రామచంద్రారెడ్డి, షేక్ బాదుల్లా , రవి, ఎంఎస్‌నాయుడు , షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తకు టీడీపీ జెండాతో వీడ్కోలు తెలిపిన ధర్మవరం



**నెల్లూరు ఆగష్టు 31, ప్రభాతవార్త-వైద్యం:** నెల్లూరు నగర నియోజకవర్గం 47వ డివిజనుకి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా కార్యకర్త గార్లపాటి సుబ్బమ్మ అంతిమ యాత్రలో ఆమె కోరిక మేరకు ఆమె దేహంపై టీడీపీ జెండాను కప్పి తెలుగుదేశం పార్టీ బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, ఆ డివిజను ఇన్‌చార్జ్ ధర్మవరం గణేష్‌కుమార్‌లు సుబ్బమ్మ పాడెను మోశారు. బుధవారం సుబ్బమ్మ మరణించగా ఆమె చివరి కోరక ప్రకారం టీడీపీ జెండాను కట్టి స్మశానానికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ధర్మవరం మాట్లాడుతూ సుబ్బమ్మ పార్టీ కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ రోజుల్లో ఇలాంటి కార్యకర్తలు చాలా అరుదుగా ఉంటారన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడంటే ఆమెకు ఎనలేని అభిమానమన్నారు. అమె అంతియాత్రలో టీడీపీ కార్యకర్తలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అద్దంకి చంద్ర

## నాదెండ్లను సత్కరించిన జిల్లా జనసేన నాయకులు



**నెల్లూరు, ఆగస్టు31 ప్రభాతవార్త-విద్య:** జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాందెండ్ల మనోహర్ ను పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెనా ్నరెడ్డి, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుయజ్‌బాబు లు గురువారం మంగళగిరిలోని పార్టీ ప్రధానకార్యాలయంలో మర్యాధపూర్వంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. అనంతరం కలియుగదైవం శ్రీ వెంకటేశ్వరుని ప్రతిమను భహూరించారుదీ ఈ సందర్భంగా దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు తమ అధినేత జన ్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 470 కేజీల వెండితో పవన్‌కళ్యాణ్ చిత్రాన్ని ఏర్పాటుచేయించటం జరిగిందన్నారు. ఈ చిత్ర పఠం తయారు చేసిన వీడియోను వీక్షించి పెద్దలు నాదెండ్ల విడుదల చేయటం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో తమ అధినేత ముఖ్యమంత్రి కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుందరరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దస్తావేజులేకర్లు పెన్ డౌన్



**వింజమూరు, ఆగస్ట్ 31, ప్రభాతవార్త:** వింజమూరులో దస్తావేజులేకర్లు ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ప్రైం 2.0పేరుతో తీసుకువస్తున్న కొత్త సాఫ్ట్‌వేర్‌ను వ్యతిరేకిస్తూ రెండవరోజు గురువారం పెన్‌డౌన్ కార్యక్రమాన్ని చేపట్టారు. నల్లబ్యాడ్జీలు ధరించి స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకొని సబ్‌రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కె.రమేష్, ప్రసాద్, రాములు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్తవిధానంతో దస్తావేజులేకర్లు, డిటిపి ఆపరేటర్లు, స్టాంప్‌వెండర్లు జీవనోపాది కోల్పోవాలి ్స వస్తుందన్నారు. ఆన్‌లైన్ సేవలంటూ ప్రభుత్వం చేస్తున్న మార్పులతో ప్రజలకు పెద్దగా సౌకర్యం కలుగకపోగా ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. కొత్త సాఫ్ట్‌వేర్‌తో దస్తావేజులు సిద్ధం చేసుకొని సంబంధిత ధృవీకర పత్రాలతో రిజిస్ట్రేషన్ కు వెళితే రిజిస్ట్రార్ ప్రింట్‌తీసినవాటిపై సంబంధిత సబ్‌రిజిస్ట్రార్ సంతకం, స్టాంపులు ఉండవన్నారు. కావున ప్రభుత్వం దస్తావేజులేకర్లు, డిటిపి ఆపరేటర్లు, వెండర్లను దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకోవాలని ఎవరికి ఇబ్బంది కలుగకుండా నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## ఆపరిష్కృత మాదిగ సమస్యలు పరిష్కరించండి



**నెల్లూరు అర్భన్, ఆగష్టు 31, ప్రభాతవార్త :** దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోకుండా ఉన్న మాదిగ సమస్యలను పరిష్కరించాలని మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లాల శ్రీనివాసులు గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గత 20 సంవత్సరాల నుంచి మన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగలకు జరుగుతున్న అన్యాయంపై అలుపెరగని పోరాటం చేస్తూ ఉన్నామని తెలిపారు. 10 అంశాలను మీ దృష్టికి తెస్తున్నామని మాదిగలకు, 59 ఉప కులాలకు న్యాయం చేయాలని కోరారు. ఎస్సీలను ఏబీసీడీ వర్గీకరణ చేయాలి, నెల్లూరు జిల్లాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనం, లైబ్రరీ, స్టడీ సర్కిల్ పున:ప్రారంభం చేయాలి, నెల్లూరు జిల్లాలో భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రావ్ భవనానికి స్థలం కేటాయించి భవనమును జిల్లా హెడ్‌క్వాటర్స్ నిర్మించాలి, ప్రత్యేక మాదిగ కమీషన్ చైర్మన్‌ను ఏర్పాటు చేయాలని, డప్పు కళాకారులకు, చర్మకారులకు రూ.5వేలు పెన్షన్ మంజూరు చేయాలని, రాష్ట్రమంతటా ప్రతి పంచాయతీలో మాదిగల సంక్షేమ భవనం నిర్మించాలని, రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో చెప్పులు కుట్టుకునే మాదిగలకు ప్రతి జాల్లలో షాపింగ్ కాంప్లెక్స్ ను నిర్మించాలని, ఎస్సీ లలో ఉండే 59 ఉపకులాలకు, మాదిగల జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాలు సంక్షేమ రంగాల్లో, రాజకీయ రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని, మాదిగ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలను వెంటనే పునరుద్దరించాలని, ఎస్సీలకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలు వెంటనే కొనసాగించాలని పల్లాల శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తమ సమస్యల పట్ల జిల్లా కలెక్టర్ హరినారాయణన్ సానుకూలంగా స్పందించారని అందుకు తాము ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా అద్యక్షురాలు పల్లాల సునీత, జిల్లా అధ్యక్షులు కాకులూరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## 25లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం



**వింజమూరు, ఆగస్ట్31, ప్రభాతవార్త:** వింజమూరులోని శ్రీవివేకానంద జూనియర్ కళాశాల ప్రధాన రహదారి నుండి డాక్టర్ మాశిలామణి వైద్యశాల సమీపం వరకు జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణపనులను గురువారం పంచాయతీరాజ్ ఇఇ ఎజెరవికుమార్ పరిశీలించారు. ఈసందర్భంగా ఇఇ రవికుమార్ ఎఇ తిరుమలయ్యకు నిర్మాణ పనులపై సూచనలు చేశారు. నిర్మాణ సమయంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎలాంటి లోపాలు లేకుండా రహదారి ఏర్పాటయ్యేలా పనులను పర్యవేక్షించాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీరాజ్ సిబ్బంది పి.చంద్రశేఖర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు రాంబాబు, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రావిపాడులో పశువిజ్ఞాన బడి



**వింజమూరు, ఆగస్ట్31, ప్రభాతవార్త:** వింజమూరు మండలం రావిపాడులో గురువారం చాకలికొండ పశువైద్యకేంద్రం ఆధ్వర్యంలో పశువిజ్ఞానబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పశుపోషకులకు వైద్యాధికారి కొమ్మికోటేశ్వరరావ్ పశువులకు వచ్చే గొంతువాపు, వివిధరకాల వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. గ్రామంలోని పశువులకు ఉచితంగా గొంతువాపు నివారణా టీకాలను వేశారు. పశుగడ్డి పెంపకం, పశుదాణా ,సబ్సిడీలను వివరించారు. ఈకార్యక్రమంలో పశు సహాయకులు మహేష్, హజరత్, కృష్ణ, భార్గవ్ , పశుపోషకులు పాల్గొన్నారు.

## కుటుంబ ఆర్ధికాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**నెల్లూరు ఆగస్టు 31, ప్రభాతావర్త-వైద్యం:** పేద బడుగు బలహీనవర్గాల కుటుంబం ఆర్థికంగా అభివృద్ధిలోకి రావాలంటే అది ఒక్క చంద్రబాబునాయుడుతోనే సాధ్యమౌతుందని తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో చంద్రబాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ శిక్షణా కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు, ఐటీడీపీ సభ్యులతో కలిసి పాల్గొన్న టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

## శిక్షణతో మరింత మెరుగైన సేవలు అందించాలి




**నెల్లూరు అర్బన్, ఆగష్టు 31, ప్రభాతవార్త** ప్రజలకు నేరుగా సేవలందించే ఉద్యోగులు శిక్షణ వల్ల క్షేత్ర స్థాయిలో మరింత మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కొండాయపాలెంలోని జీసెస్ సెంటర్‌లో జరుగుతున్న ఆరు రోజుల పంచాయతీ కార్యదర్శుల శిక్షణా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణార్థులనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా జీవితంలో శిక్షణ అనేది నిరంతర ప్రక్రియ అని, అన్ని మనకు తెలుసు అన్న భావన సరికాదని, శిక్షణ వలన కొత్త విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగులకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రఖ్యాత ఆంగ్లో ఇండియన్ రచయిత డాక్టర్ అబ్దుల్ గావనేజ్ తెలిపినట్లుగా ప్రతి ఉద్యోగికి క్రమశిక్షణతో పాటు సామర్థ్య నిర్వహణ ఎంతో ముఖ్యమన్నారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమాల వల్ల సామర్థ్య నిర్వహణ పెంపొందించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాలకు కేవలం ఆషామాషీగా హాజరు కాకుండా మంచి ఆలోచన, నేర్చుకోవాలనే స్ఫూర్తితో ఉండాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశం తదుపరి పరిపాలనలో ఆచరణాత్మకంగా ఉపయోగపడుతుందన్నారు. 73,74 రాజ్యాంగ సవరణల తర్వాత ఉద్భవించిన పంచాయతీ రాజ్ వ్యవస్థలో పంచాయతీ కార్యదర్శి పోస్టు చాలా కీలకమైందన్నారు. ప్రజా జీవితంలో మార్పు తీసుకువచ్చే రాజ్యాంగబద్ధమైన పోస్టులో ఉండి తమ పరిధిలోని గ్రామాలను ఏ మేరకు మార్పు చేయగలమనే సంకల్పంతో పనిచేయాలన్నారు. పరిపాలనలో వివిధ రకాల ఒత్తిడులు సహజమని, వాటిని అధిగమించి పని చేసినప్పుడే తృప్తి కలుగుతుందన్నారు. జిల్లా పంచాయతీ అధికారి సుష్మిత మాట్లాడుతూ జిల్లాలోని అందరు పంచాయతీ కార్యదర్శులకు ఆరు రోజుల పాటు నాలుగు విడతలుగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో కేవలం క్లాసు రూమ్‌కు పరిమితమయ్యే శిక్షణయే కాకుండా రెండు రోజుల పాటు క్షేత్ర స్థాయికి తీసుకువెళ్లి సమగ్ర శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పంచాయతీ రాజ్ చట్టం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు, స్వమిత్వ తదితర విషయాలపై సంపూర్ణ శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి పాల్గొన్నారు.

## సురక్షిత తాగునీటి సదుపాయం కల్పించేలా చర్యలు




**నెల్లూరు అర్బన్, ఆగష్టు 31, ప్రభాతవార్త** జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టల్స్‌లో, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లో, ఏరియా ఆసుపత్రుల్లో సురక్షిత తాగునీటి సదుపాయం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్లో జిల్లా కలెక్టర్ హరినారాయణన్, సంక్షేమ శాఖల అధికారులు, వైద్య పరిశ్రమలు, గనులు, వాణిజ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు శాఖల అధికారులతో సమావేశమై జిల్లాలోని సంక్షేమ హాస్టల్స్‌లోని పిల్లలకు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలకు, ఏరియా ఆసుపత్రులకు వచ్చే రోగులకు కార్పొరేట్ సెక్టార్ వారి సహకారంతో సురక్షితమైన తాగునీటి సదుపాయం కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సురక్షిత తాగునీటి సదుపాయం లేని సంక్షేమ వసతి గృహాలను, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలను, ఏరియా ఆసుపత్రులను గుర్తించి వాటిలో కార్పొరేట్ సెక్టార్ వారి సహకారంతో సురక్షిత తాగునీటి సదుపాయ కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, పరిశ్రమలు, గనులు, వాణిజ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు శాఖ అధికారులను ఆదేశించారు. పది రోజుల్లో పూర్తి కార్యాచరణ, ప్రణాళికను తయారు చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే బాలికలు ఉండే వసతి గృహాల్లో అవసరమైతే మరుగుదొడ్ల నిర్మాణాలకు కూడా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం సుధాకర్, మైన్స్ శాఖ డీడీ శ్రీనివాస్, జీఎస్టీ జాయింట్ కమీషనర్ ఏ.రవీంద్రనాథ్‌రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రాజశేఖర్, డీసీహెచ్ఎస్ రమేష్‌నాథ్, ఐటీడీఏ పీఓ మందా రాణి, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పరిమళ, గురుకుల పాఠశాల డీసీఓ హేమలత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాలను ఘననీయంగా పెంచాలి



**కోవూరు , ఆగస్టు31 ప్రభాతవార్త :** విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను, సామర్థ్యాలను పెంపుదల చేసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని డిప్యూటీ డీఈవో ప్రసన్నలక్ష్మి అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో గురువారం కోవూరు, బుచ్చికి సంబంధించిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులు కాంప్లెక్స్ స్థాయి శిక్షణ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమ్మిట్-1లో అనేకమంది విద్యార్థులు పరీక్షలకు సంబంధించి ఆశించిన మేర జవాబులు రాయలేదన్నారు. దీనిపై ప్రాథమిక దశ నుంచే ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులకు చదవడం, రాయడం తప్పనిసరిగా నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## బాల్య వివాహాల నిషేధ చట్టంపై వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



**నెల్లూరు అర్బన్, ఆగష్టు 31, ప్రభాతవార్త** బాల్య వివాహాలు చేయటం నేరమని చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అన్నారు. బాల్య వివాహాల నిషేధ చట్టంపై రూపొందించిన వాల్ పోస్టర్‌లను జిల్లా కలెక్టర్ హరినారాయణన్, డీఎంహెచ్‌ఓ పెంచలయ్య, పీడీఐసీడీఎస్ హేన సుజన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు ఆడ పిల్లల జీవితాలపై దారుణ ప్రభావం చూపిస్తాయని, అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు నిండిన తరువాతే వివాహం చేయాలన్నారు. బాల్య వివాహాలు చేసిన ప్రోత్సహించిన జైలు శిక్ష, జరిమాన విధిస్తారన్నారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసినట్లయితే బాలల సంరక్షణ యూనిట్ 9440814522 నెంబరుకు ఫోన్ చేసి తెలపాలని కోరారు.

## శ్రీకోదండరామస్వామి వారి దేవస్థానం బాలాలయ ప్రతిష్ట మహోత్సవం



**బుచ్చి ఆగష్టు 31 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీకోదండరామస్వామి వారి దేవస్థానం బాలాలయ ప్రతిష్ట మహోత్సవం సెప్టెంబర్ 1 వ తేది నుండి 4 వ తేది వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి,నారాయణం కళ్యాణ చక్రవర్తి తెలిపారు. శ్రీసీతాలక్ష్మణ సమేతులై వేంచేసియున్న శ్రీకోదండరామ స్వామి వారికి మరియు ఉప ఆలయంలైన శ్రీ చతుర్భుజ లక్ష్మీ అమ్మవారు, శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారు, శ్రీ అండాళ్ అమ్మవారు, శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వార్ల ఆలయ జీర్ణోద్ధరణ,మహాకుంభాభిషేకం కార్యక్రమంలో భాగంగా బాలాలయ ప్రతిష్ట మహోత్సవం వైఖానస భగవత్ శాస్త్రోక్తంగా నిర్వహించటకు సంకల్పించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమం వైఖానస ఆగమ చూడమణి,తిరుమల తిరుపతి దేవస్థానం వైఖానస ఆగమ పండితులు శ్రీమాన్ పరాంకుశం సీతారామాచార్యులు వారి బృందంచే వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు విచ్చేసి స్వామి వార్లను దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించి స్వామి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో భాగంగా కరపత్రాలను విడుదల చేశారు.

## సింగనపల్లిలో సచివాలయ విఎఎస్ ఆత్మహత్య



**మర్రిపాడు, ఆగస్ట్31, ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం సింగనపల్లి పంచాయతీ యల్లారెడ్డి కొట్టాలు గ్రామానికి చెందిన మనికల మురళి(25) బుధవారం రాత్రి మృతిచెందాడు. మురళి అనంతసాగరం మండలం పాతాళపల్లి సచివాలయ పరిధిలోని రైతు భరోసాకేంద్రంలో విఎఎస్‌గా పనిచేస్తున్నాడు. కుటుంబానికి సంబంధించిన సమస్యల వలన ఈనెల 25న పొలాల్లో వాడే గడ్డి మందు తాగి ఆత మ్రహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు కడప హాస్పిటల్‌కు తరలించి చికిత్స చేయిస్తుండగా బుధవారం రాత్రి మృతి చెందినట్లు మర్రిపాడు పోలీసులకు సమాచారం అందింది. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మన్నారు.

## ఏపీపీఈయూ మహాసభలకు ఎంపీ వేమిరెడ్డికి ఆహ్వానం



**నెల్లూరు సిటీ, ఆగష్టు 31, ప్రభాతవార్త** వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరులోని ఆయన నివాసంలో అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘాల(ఏఐపీఈయూ) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. సెప్టెంబరు3వ తేదీన నెల్లూరులోని ఎన్‌జీవో హోంలో నిర్వహించనున్న గ్రూప్-సీ, జీడీఎస్ ద్వైవార్షిక మహాసభలకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా జడీఎస్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి ఎస్.పెంచలయ్య మాట్లాడుతూ పోస్టుమెన్, ఎంటీఎస్ డివిజనల్ వర్కింగ్ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ద్వైవార్షిక మహాసభల సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ఎంపీని ఆహ్వానించిన వారిలో నెల్లూరు డివిజన్ ఏఐపీఈయూ గ్రూపు-సీ అధ్యక్షులు సీహెచ్ హరి, నెల్లూరు డివిజన్ ఏఐపీఈయూ పోస్టుమెన్, ఎంటీఎస్ యూనియన్ ప్రెసిడెంట్ బి.పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీవీ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో ఎంపీ దంపతులు




**నెల్లూరు సిటీ, ఆగష్టు 31,ప్రభాతవార్త** వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు శ్రీ కస్తూరిదేవి విద్యాలయ ప్రాంగణంలో జరిగిన జీవీ రెడ్డి 3వ వర్ధంతి సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేవీ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఎంపీ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నిబద్ధత కలిగిన వ్యాపార వేత్త, నైతిక విలువలు కలిగిన సంఘ సేవకుడిగా, క్రమశిక్షణ కలిగిన విద్యావేత్తగా జీవీ రెడ్డి ఖ్యాతి గడించారని కొనియాడారు. శ్రీ కస్తూరిదేవి విద్యాలయ సంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్‌గా అంకిత భావంతో జీవీరెడ్డి అందించిన సేవలను ఈ సందర్భంగా వీపీఆర్ గుర్తు చేసుకున్నారు. అనంతరం రవీంద్రనాథ్ ఠాగూర్ ఆడిటోరియం నిర్వాహకులు ప్రత్తి శ్రీనివాసులు(ప్రత్తి సూరి కుమారుడి) ఆధ్వర్యంలో శ్రీ కస్తూరిదేవి విద్యాలయ విద్యార్థినులు, సిబ్బందికి వీపీఆర్ దంపతులు పోషకాహారాన్ని అందజేశారు.

## ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



**సైదాపురం, ఆగష్టు 31,ప్రభాతవార్త** ప్రజలకు నిత్యవసరాల వస్తువులను పెంచి వారి నడ్డివిరుస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్ ధ్వజమెత్తారు. మండల కేంద్రమైన సైదాపురంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరిస్తూ గురువారం కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలు ఎన్నికల కోసం జిమ్మిక్‌లు చేస్తూ నిత్యవసర ధరలను పెంచి పేద ప్రజల నడ్డివిరుస్తున్నారని అన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు 365 రూపాయలు ఉన్న ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్‌ను కేంద్ర ప్రభుత్వం వెయ్యి రూపాయలు చేయడం సరైంది కాదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండున్నర లక్షల కోట్లు నవరత్నాల కోసం ఖర్చు చేశారని, ఆ డబ్బులు రైతులకు, పేద ప్రజలకు ఖర్చు చేస్తే బాగుండేదని అన్నారు. గ్రామ సర్పంచ్‌ల పరిస్థితి మరి దారుణంగా తయారైందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కంటా శ్రీనివాసులురెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, నాయకులు దర్శి నాగభూషణం, భాస్కర్‌రెడ్డి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడుని కలిసిన ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి, విపిఆర్‌లు



**ఉదయగిరి ఆగస్టు 31, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని గురువారం హైదరాబాదు లోని చంద్రబాబునాయుడు నివాసంలో ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఆయనతోపాటు నెల్లూరు నగర నియోజకవర్గ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు ఉదయగిరి నియోజకవర్గంలోని రాజకీయాలపై కాసేపు కూలంకషంగా చర్చించినట్లు సమాచారం.

## సెప్టెంబర్ 2న జరగనున్న వైయస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి



**కందుకూరు, ఆగస్టు31, ప్రభాతవార్త** సెప్టెంబర్ 2న జరగనున్న వైయస్సార్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి కోరారు.గురువారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కందుకూరులోని తహశీల్దార్ కార్యాలయ సమీపంలో ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద సెప్టెంబర్ 2వ తేదీన ఉదయం 8:30లకు వర్ధంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో నాయకులు,వైసీపీ అభిమానులు వారి సమీపంలో ఉన్న డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించాలని ఆయన సూచించారు.వైయస్సార్ అంటే ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి ఒక ల్యాండ్ మార్క్‌గా మహీధర్‌రెడ్డి అభివర్ణించారు.వైయస్సార్ పథకాలను,వాటి సంక్షేమ పాలనను మరొకసారి అందరూ నెమరువేసుకుంటూ,సెప్టెంబర్ 2న వారికి ఘనంగా నివాళులర్పించడం మన కనీస బాధ్యత అని ఆయన వివరించారు.ఈ సమవేశంలో వైసీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## మార్కెట్‌లోకి విడుదలైన ఇసుజు "ఎస్-క్యాబ్ జెడ్"

**నెల్లూరు, ఆగస్టు31 ప్రభాతవార్త-విద్య** సివిక్రూ క్యాబ్ విభాగంల 18 అత్యుతన్న శ్రేణి ఫీచర్లు సహా 30కంటే ఎక్కువ నూతన సాంకేతికతను కలిగిన ఎస్-కా ్యబ్‌జెడ్ వాహనాన్ని గురువారం ఇసుజు మోటార్స్ ఇండియా బుధవారం మార్కెట్‌లోని విడుదల చేసింది. ఈ సందర్భంగా నగరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఇసుజు మోటార్‌స ఇండియా డిప్యూటీ ఎండి టోరు కిషిమోటో మాట్లాడుతు తమ వాహనాన్ని మరింత హంగులతో, మరింత సౌకర్యవంతమైన ఫీచర్స్‌తో మార్కుట్‌లోకి విడుదల చేయటం సంతోషంగాఉందన్నారు. ఇది వాణిజ్య వాహన విభాగంలో స్మార్ట్‌గా కనిపించే శక్తివంతమైన వాహనమన్నారు. ఈ వాహనంలో ఈగిల్ ఇన్‌స్పైర్ట్‌క్రోమ్ గిల్, బైఎల్ ఇడి ప్రోజెక్టర్ హెడ్‌ల్యాంప్స్, ఎల్ ఈడి డిఆర్‌ఎల్, ఫ్రంట్‌పాగ్ లా ్యంప్, గన్‌మోటల్ షార్క్‌ఫిన్ యాంటినా, నూతన డిజైన్, 6 స్పోక్‌వీల్ కవర్స్, స్మార్ట్ అండ్ స్టైలిష్ బ్యాక్ ఎల్ ఈడి లైట్స్ ఉన్నాయన్నారు. వారి వారి వ్యాపార అవసరాలను తీరుస్తూనే తమ వామనం అత్యంత సుందరంగా కనిపించనుందన్నారు. అలాగే కీలెస్‌ఎంట్రీ, ఆటోమేటిక్ ఆడియో కంట్రోల్స్, క్రోమ్ ఆర్‌ఓలు, ఎత్తు సర్దుబాటు చేసుకోగల హెడ్‌రెస్ట్‌లు, ముందువరుసలో రెండు చార్జింగ్ పిన్స్, పవర్‌విండోస్, బై ఎల్‌ఈడీ ప్రోజెక్టర్ ల్యాంప్స్ ఈ వాహనం ప్రత్యేకతలని తెలిపారు. నాలుగు అత్యాధునిక రంగుల్లో లభించే ఈ వాహనం బిఎస్6.2 ఇంజన్‌తో ఎక్స్‌షోరూం ధర 1499910గా ఉందన్నారు. అందరూ తమ వాహనాన్ని ఆదరించాలని ఆయనకోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాబుష్యూరిటి భవితకు గ్యారంటి




**కావలిరూరల్, ఆగస్ట్31, ప్రభాతవార్త:** కావలి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆద్వర్యంలో పార్టీ కార్యాలయంవద్ద రాష్ట్ర పార్టీ ప్రతిష్టాత్మాకంగ నేటినుండి నిర్వహించనున్న బాబుష్యూరిటి భవిష్యత్‌కు గ్యారంటి శిక్షణాకార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈసందర్భంగ మాలేపాటి మాట్లాడారు.సంక్షేమం అభివృద్ది పేరుతో రాష్ట్రప్రజలను దృష్టిలోవుంచుకొని మీనీ మహానాడులో ప్రకటించిన టి.డి.పి జాతీయ అద్యక్షుడు నారా చంద్రబాబునాయుడుప్రవేశపెట్టిన బాబుష్యూరిటి భవిషత్ గ్యారంటి పదకం ప్రజలలోకి విసృతంగ తీసుకుపావాలని పార్టీ కుటుంబసభ్యులందరిని కోరారు పార్టీ అదికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు పూర్తిబరోసా యువగళం నిధినుంచి నిరుద్యోగబృతి,బి.సిలకు రక్షణచట్టం,వంటి అద్భుతమైన పదకాలతో పేదప్రజలకు ధనవంతులుగమార్చవచ్చని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో అదికారంలోకి రాబోయేది తెలుగుదేశంపార్టీయేనని దీమా వ్యక్తంచేశారు.నారాచంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పదకాలను తెలిపారు.ఈపదకాలను ప్రజలలోకి విసృతంగ తీసుకెళ్ళేందుకు వందమంది ఓటర్లకు ఒక వాలంటీర్‌ను ఏర్పాటుచేయాల్సిందిగ నాయకులను కోరారుటి.డి.పితోనే అణగారిన ప్రజలు చైతన్యవంతులౌతారని చంద్రబాబునాయుడ్ని ముఖ్యమంత్రిని చేసుకోవడమే మనధేయమన్నారు.ఎన్నికల సమయం విచ్చేస్తున్న తరుణంలో ప్రతికార్యకర్త ఒక సైనికుడిగామారి వైకాపాను ఈరాష్ట్రంనుంచి సాగనంపాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో కావలి నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు బొమ్మి సురేంద్ర,నియోజకవర్గంలోని టి.డి.పిరాష్ట్ర,జిల్లా,నియోజకవర్గస్థాయి నాయకులు,క్లస్టర్,యూనిట్ ఇన్‌చార్జ్‌లు,బూత్ కన్వీనర్లు,అనుబంధసంఘ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లినేనికి రాఖీ కట్టిన తెలుగు ఆడపడుచులు



**కలిగిరి, ఆగష్టు31, ప్రభాతవార్త;** తెలుగుదేశంపార్టీ ఉదయగిరి ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారావుకు కలిగిరి క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం మహాశక్తి ఆడపడుచులు రాఖీకట్టి హారతులు ఇచ్చారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా బొల్లినేని వెంకట రామారావు ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుబాఖాంఓలు తెలిపారు. గురువారం టిడిపికార్యాలయంకి చేరిన మహాశక్తి మహిలలు రామారావుకు రాఖీకట్టి శుబాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగాప్రజలంతా ఘనంగా జరుపుకునే రక్షాబంధన్ పండుగ సోదరబావానికి ప్రతీకకగా నిలుస్తుందన్నారు. అందుకనేఆడబిడ్డలకు అండగా, అన్నగా నిలబడే మన రామారావు అన్నగారికి రాఖీ కట్టి రాఖీపండుగ శుబాకాంక్షలు తెలియ జేయడం జరిగిందన్నారు.

## యువగళంపాదయాత్రకు సంఘీబావం తెలిపిన కావలి టి.డి.పి శ్రేణులు




**కావలిరూరల్, ఆగస్ట్31, ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ జాతాయప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు ప్రతిష్టాత్మకంగ చేపట్టిన యువగళంపాదయాత్ర గురువారంకు 200రోజులు పూర్తిచేసుకున్న సందర్బంగ కావలి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆద్వర్యంలో కావలి పట్టణంలో బారీర్యాలి చేపట్టారు.ఈసంఘీబావయాత్ర పార్టీ కార్యాలయంనుంచి శివాలయంరోడ్,పోలేరమ్మగుడిమీదుగ విష్ణాలయంమీదుగ ట్రంకురోడ్‌కు చేరుకొని అక్కడనుండి ఎన్.టి.ఆర్ విగ్రహంవరకు బారీసంఖ్యలో నిర్వహించారు.ఎన్.టి.ఆర్ విగ్రహానికి గజమాలవేసి జోహార్ ఎన్.టి.ఆర్,ఆమర్‌రహే ఎన్.టి.ఆర్ అంటు నినాదాలు చేశారు.అనంతరం విలేఖర్ల సమావేశంలో మాలేపాటి మాట్లాడారు.నారా లోకేష్‌బాబు యాత్రనేటితో200 రోజులుపూర్తయి 2,710కొలోమీటర్లు పూర్తిచేశారన్నారు.సగటున రోజుకు 13నుంచి 14కిలోమీటర్లు ప్రజాసమస్యలపై లోతైన అద్యయనంచేస్తూ అదికారంలోకివస్తే ఏంచేస్తామో అక్కడికక్కడే ప్రకటనచేస్తు పాలకపక్షంపై పదునైన మాటలతో విమర్శలు,సెల్ఫీ చాలెంజ్‌లు,ప్రతి 100కిలోమీటర్లకు ఒక శిలాఫలకం ఏర్పాటుచేస్తు పాదయాత్ర ముందుకు సాగిస్తున్నారని ఇప్పటివరకు 77నియోజక వర్గాలు 185మండలాలు,1670గ్రామాలు,64బహిరంగ సభలు,132ముఖా,ముఖి సమావేశాలు,8రచ్చబండ సామావేశాలు,10ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి అదరహో అని పిస్తున్నారని వాఖ్యానించారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బొమ్మి సురేంద్ర,నియోజకవర్గంలోని రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గస్తాయి నాయకులు,టి.డి.పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.